# ఆనందం

—శేతమపసు

కేరాఫ్ జి.తమ్మయ్య,
డోర్ నెం 12–100, పాతగాజువాక,
పంతులుగారి మేడ దగ్గరలో,
విశాఖపట్నం –530 026.

ఆనందం జగదాంబ సెంటర్‌లో సిటీబస్సెక్కాడు. వెనుకనుంచి జనాన్ని తోసుకుంటూ ముందున్న లేడీస్ సీట్స్ దగ్గరకు వెళ్ళాడు.

ఒక లేడీస్ సీటు ఖాళీగా వుంది. ఆ సీటులో తనొక్కడే కూర్చున్నాడు.

ఒక్కసారి లేడీస్ సీట్లన్నీ పరికించాడు. ఒక అందమైన అమ్మాయి లేదు. 'షోకలరింగ్' 'మై బేడ్‌లక్' మనసులో అనుకున్నాడు.

బస్సు తర్వాత స్టాప్‌లో ఆగింది ఎవరూ అమ్మాయి ఎక్కలేదుగాని ఇద్దరు ముసలావిడలు ఎక్కారు. వెనుకనుంచి ఎవరో అన్నారు. ఇద్దరు ముసలావిడలకి లేడీస్ సీట్లు ఇచ్చేయమని. నీకెందుకులేవోయ్ అన్నాడు.

ఆనందానికి తన ఒక్కడికోసం ఇద్దరు ముసలోళ్ళు నుంచున్నారని తెలుసు. అయినా ఇవ్వడానికి మనసు ఒప్పుకోలేదు. ముసలోళ్ళు ఇద్దరు అలాగే నుంచొని వున్నారు.

బస్సు దాని తర్వాత స్టాప్‌లో ఆగింది. ఎవరో అందమైన అమ్మాయి చేతిలో పుస్తకాలతో హృదయాన్ని లోతుగా గుచ్చే అమాయకపు చూపులతో బస్సెక్కింది.

ఆ అమ్మాయి ఆనందం సీటుముందు నుంచుంది. ఆనందం వినయంగా లేచి ఆ అమ్మాయిని కూర్చోమన్నాడు. బస్సులో కొందరు ఈ విడ్డూరాన్ని చూసి నవ్వుకుంటున్నారు. ఎంతైనా ఈ కాలపు కుర్రోడని అనుకుంటున్నారు.

ఆ అమ్మాయి కూర్చోకుండా ముసలోళ్ళనిద్దరినీ కూర్చోపెట్టింది. ఒక్కసారి వెనక్కి తిరిగి ఆనందంవంక సూటిగా చూసింది. చదువుకున్నవాళ్ళు మీకైనా బుద్ధి ఉండొద్దు ముసలోళ్ళు ఇద్దరూ నుంచుంటే లేడీస్ సీట్లో మీరు కూర్చుంటారా అని అనేసి కొంచెం సముదాయించి "సారీ ఏదో బ్రదర్‌లా భావించి అడిగా" అని అంది.

ఆనందం ఖంగుతిన్నాడు. ఆ అమ్మాయి తిట్టినందుకుకాదు. బ్రదర్‌లా భావించినందుకు. *

---

"నువ్వెవర్ని పెళ్ళిచేసుకున్నా నాకేం అభ్యంతరం లేదు. ఆ అబ్బాయిని సాయంత్రం నాలుగు గంటలకు నన్ను కలవమనిచెప్పు..."

"నేను ప్రహ్లాద్‌ని ప్రేమిస్తున్నాను నాన్నా! అతన్నే పెళ్ళిచేసుకుంటాను" అని కుముద చెప్పినపుడు తండ్రి ఆనందరావు చెప్పిన సమాధానమిది.

* * *

ఆనందరావు ప్రహ్లాద్‌ని ఆ అరగంట సంభాషణలో పూర్తిగా అంచనా వేసాడు. కుర్రాడు తెలివైనవాడు. తనంత ఆస్తిపరుడు కాకపోయినా బాగా ఉన్నవాడే. కాలం కలిసొస్తే తన తెలివితేటలతో ఉన్న ఆస్తిని పదిరెట్లు చేయగలడన్న నమ్మకం కుదిరింది ఆనందరావుకు. సంతృప్తిగా తలపంకించి చెప్పాడు.

"మీ ఇద్దరిపెళ్ళి నాకు సమ్మతమే. అయితే నాదొక చిన్నమాట. నాకు ఒక్కతే కూతురు. అదికాస్తా పెళ్ళి అయి దూరంగా వెళ్ళిపోతే నేను డబ్బుండికూడా అనాథనవుతాను" చిన్నగా నవ్వి కొనసాగించాడు "నువ్వు ఇల్లరికం వస్తే ఆ ప్రమాదముండదు. నా కూతురు నా దగ్గరే ఉంటుందప్పుడు. ఏమంటావ్?"

"క్షమించండి. నా భార్యని పోషించుకోగలననే నమ్మకం నాకుంది. వేరెవరి ఇంట్లోనో ఉంటూ లోకానికి చులకన కాలేను. ఆత్మగౌరవాన్ని చంపుకోలేను. మీరు కాదన్నా నేను కుముదను పెళ్ళిచేసుకోవడం మాత్రం ఖాయం" స్థిరంగా చెప్పాడు ప్రహ్లాద్.

"వెల్. నువ్వు నాకు పూర్తిగా నచ్చావు"

* * *

అప్పటికి ప్రహ్లాద్, కుముదల పెళ్ళయి ఆరు నెలలయింది.

ఓడలు బళ్ళయ్యాయి. ప్రహ్లాద్ బిజినెస్‌లో పూర్తిగా దెబ్బతిన్నాడు. ఒక్కసారి మధ్య తరగతిలోకి వచ్చిపడ్డాడు. ప్రహ్లాద్, అతడి తల్లిదండ్రులు విష్ణుమూర్తి, నిర్మల కూడా ఆ మధ్యతరగతి జీవితానికి అలవాటుపడుతున్నారు. కానీ కుముద అలవాటుపడలేకపోయింది. ప్రహ్లాద్ ఇంట్లో లేని సమయం చూసి వచ్చాడు ఆనందరావు.

# ఈ గెలుపు నీదే

—సోమయాజుల సోదరులు

ఎస్.సాయిప్రసాద్, ప్రైవేటు జి.ఎం.,
ఆంధ్రాబ్యాంక్, ఫస్ట్‌ఫ్లోర్,
సుల్తాన్‌బజార్, కోటీ, హైదరాబాద్.

పరామర్శ అయ్యాక "బావగారూ! మీ అబ్బాయిని నా ఇంటికి వచ్చేయమని చెప్పండి. అతడి తెలివితేటలమీద నాకు నమ్మకముంది. అతడి తెలివితేటలూ, నా ఆస్తి కలిస్తే ఇక తిరుగుండదు" విష్ణుమూర్తితో అన్నాడు ఆనందరావు.

"అమ్మాయ్ కుముదా! వస్తున్నావా నాతో?"

"వస్తున్నాను నాన్నా" తడుముకోకుండా చెప్పింది.

విష్ణుమూర్తి దంపతులు అవాక్కయి చూస్తుండగానే, ఆ తండ్రీ కూతుళ్ళు వెళ్ళిపోయారు.

* * *

ఆరు నెలలు గడిచాయి. ప్రహ్లాద్ ఆనందరావు ఇంటికి రాలేదు. కుముదకు తన జీవితం మీద అసహ్యం వేసింది. తను చేసిన పని ఎంత పొరపాటో అర్థమయింది. ఈ ఆస్తికంటే అతడి ప్రేమ ఎన్నిరెట్లు గొప్పదో – అతడు గతంలో తనతో మాట్లాడిన మాటలన్నిటిద్వారా గుర్తురాసాగింది.

ఆ సాయంత్రం ఆనందరావు ఇంటికి వచ్చేసరికి బల్లమీద ఉత్తరం ఉంది.

"నాన్నా నేను తప్పుచేస్తే మందలించవలసిన నువ్వే నాచేత తప్పు చేయించావు. నా తప్పు నేను తెలుసుకున్నాను. క్షమించమని అడగడానికి ఈ ఆరు నెల్లోనూ నేను కోల్పోయినది ఇక జీవితాంతం కోల్పోకుండా ఉండడానికి ప్రహ్లాద్ దగ్గరకెళ్తున్నాను —మీ కుముద.

ఉత్తరం చదివి ప్రహ్లాద్ ఇంటికి బయల్దేరాడు ఆనందరావు. అతడు ఆత్మవిశ్వాసంతో తనమీద సాధించిన గెలుపుని అభినందించడానికి *

---

## కాబోయే కథకులకు కాసిని చిట్కాలు — ఆర్.దమయంతి

- 'చదివాక— పేజీ తిప్పేసినా, పుస్తకం మూసేసినా కథ మాత్రం రీడర్ మనసులో అలా— ముద్రించుకుపోవాలి— కథ అలా రాయాలి రాస్తే' అనే పట్టుదల ముఖ్యంగా వుండితీరాలి.
- కథలో పాత్రలూ, చిత్రీకరణలూ, వర్ణనలూ, వైభవాలు ఏవీలేకున్నా లేకపోయే పోనీ. చదివించగలిగే గుణం మాత్రం వుండితీరాలి.

మరికొన్ని వచ్చేవారం

---

రచయిత్రిగా మీ భవిష్యత్తుకు ఈ పేజీ సోపానమనుకోండి. ఈ పేజీలో రచయి(త)త్రు పేజీ కథ మీ రైటింగ్‌లో ఒక పేజీ మాత్రమే వుండాలి.